



'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 24.08.2025 | సంపుటి : 2 | సంచిక :202 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Sunday | 24.08.2025 | volume : 2 | Issue : 202 | Pages : 8 | Cost : 2/- |



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




## అంతరిక్షంలో సుదూర
# తీరాలను శోధిద్దాం

### మానవాళి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేద్దాం
### అంతరిక్ష శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ పిలుపు


**న్యూఢిల్లీ :** మానవాళి భవిష్యత్తును మరింత ప్రకాశవంతం చేసేందుకు అంతరిక్షంలో సుదూర తీరాలను శోధించేందుకు సిద్ధం కావాలని శాస్త్రవేత్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టనున్న అంతరిక్ష మిషన్ల కోసం పెద్ద ఎత్తున వ్యోమగాములను సిద్ధం చేస్తున్నామని, యువత ఇందులో భాగం కావాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఆయన శనివారం దేశవ్యాప్తంగా ఉన్న అంతరిక్ష శాస్త్రవేత్తలు, విద్యార్థులు, విధానకర్తలనుద్దేశించి వీడియో మాధ్యమంద్వారా ప్రసంగించారు. 'మనం చంద్రుడు, అంగారకుడిని చేరుకున్నాం. ఇప్పుడు అనేక రహస్యాలు దాగున్న రోదసిలోని సుదూర తీరాలపై పరిశోధనలు చేయాల్సి ఉంది. దానివల్ల భవిష్యత్తు తరాలకు మరిన్ని వెలుగులు ప్రసాదించే అవకాశం దక్కుతుంది. అంతరిక్ష రంగంలో ఒకదాని తర్వాత మరో విజయం మనకు, మన శాస్త్రవేత్తలకు ఆనవాయితీగా మారిపోయింది. ఏ సరిహద్దూ చివరిది కాదని మనకు విశ్వం చెబుతోంది' అని మోదీ పేర్కొన్నారు. 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని పునరుద్ఘాటించారు.



## నచ్చకపోతే మా ఉత్పత్తులు
# కొనకండి

- పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ కౌంటర్

07



## 'ధర్మస్థల' కేసులో
# కీలక మలుపు

- ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే
- అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి
- తప్పకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా
- అబద్ధమని చెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

06

## స్థానిక ఎన్నికలకు ముందే
# పదవులు పంచాలి

- పీసీసీ కోర్ కమిటీలో నేతల సూచనలు
- స్థానిక ఎన్నికల వ్యూహంపై సమీక్ష



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :**
స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. ఇది పార్టీ కార్యకర్తల్లో భరోసా కలిగించడమే కాక, జట్టుగా ముందుకు వెళ్లే ఉత్సాహాన్నిచ్చే అంశంగా నేతలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన పీసీసీ కోర్ కమిటీ సభ్యులతో జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. 02

## ఓట్ చోరీపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

- లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్
- పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- కేసీఆర్ సవరణతో బీసీలకు తీరని అన్యాయం
- గాంధీభవన్ సమావేశంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

02





03

## తక్షణమే యూరియా
# సరఫరా చేయండి

ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో మంత్రి తుమ్మల



03

## సిరిసిల్ల కార్మికులను
# ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ లేఖ



## 5లక్షలతో పేదల
# ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

బీజేపీ ఎంపీలు అయినప్పటికీ, రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని, తమ దృష్టికి వచ్చిన కొంతమంది పేదల జాబితాను మంత్రికి అందించామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకంలో రూ. 5 లక్షలతో ఇల్లు పూర్తవడం సాధ్యం కాదని, కనీసం రూ. 12 లక్షల వరకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 03

## స్పీకర్ నోటీసులపై
# సర్వత్రా ఉత్కంఠ

- ఏం జరుగుతుందో అన్న రాజకీయ చర్చ
- ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బీఆర్ఎస్

సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, ఇప్పుడు ఏమి జరగబోతుందనే అంశంపై రాజకీయంగా చర్చ జోరుగా సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న ఉత్కంఠ అన్నిచోట్లా నెలకొంది. ముఖ్యంగా విపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ఈ ప్రక్రియను ఆసక్తిగా గమనిస్తోంది. 03





## హైడ్రా రాకతో
# తగ్గిన ఆక్రమణలు

- దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
- నాలాలను రక్షించడంతో పాటు ఆక్రమణలు తొలగిస్తున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

03

# మా పెళ్లికి తప్పక రండి..

## ఇదొక కొత్త తరహా సైబర్ క్రైమ్

- వెడ్డింగ్ ఇన్విటేషన్ కార్డ్ పేరుతో ఏపీకే ఫైల్
- క్లిక్ చేయగానే.. డేటా చోరీ
- అప్రమత్తంగా వ్యవహరించాలని సైబర్ నిపుణుల సూచనలు

04

అమాయక ప్రజల ఖాతాల్లో డబ్బులు కాజేసేందుకు సైబర్ కేటుగాళ్లు ఎప్పుడూ కాచుకొని కూర్చుంటున్నారు. కొత్త మార్గాల్లో బురిడీ కొట్టించి ఖాతాదారుడికి తెలియకుండా సొమ్ము బదిలీ చేసుకుంటున్నారు. ఇలాగే మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మోసపోయారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఆగస్టు 30న వివాహం ఉందంటూ వాట్సప్ వేదికగా బాధితుడికి ఆహ్వానం అందింది. "పెళ్లికి రండి. ఆనందం అనే గేట్లు తెరిచే కీ ప్రేమ" అని ఒక సందేశాన్ని పంపి.. వెడ్డింగ్ ఇన్విటేషన్ కార్డ్‌ను ఒక ఫైల్ రూపంలో జతచేశారు. అదొక ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఏపీకే). ఇక సదరు ఉద్యోగి ఆ ఫైల్‌ను క్లిక్ చేయగానే.. సైబర్ నేరగాళ్లు అతడి డేటా మొత్తాన్ని పొందారు. వెంటనే అతడి ఖాతాలోని రూ.1,90,000ను కాజేశారు.



# ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

- అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశ వ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్ఎస్ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్ఎస్ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శత్రువులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



# మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

## మూసీ పునరుద్ధరణలో వెనక్కి పోము

## మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారని మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని, భావి తరాల కోసం నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్‌గా నిలుపుతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు- చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ-పీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(-టె-క్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీ-పీఐ - తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల అగచాట్లు

## క్యూలైన్లలో పడుతున్న తిప్పలు.. పాలమూరులో సొమ్మసిల్లిన రైతు

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులోకి ఎక్కించారు.

# స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పంచిపెట్టాలి

- పీసీసీ కోర్ కమిటీలో నేతల సూచనలు
- స్థానిక ఎన్నికల వ్యూహంపై సమీక్ష



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. ఇది పార్టీ కార్యకర్తల్లో భరోసా కలిగించడమే కాక, జట్టుగా ముందుకు వెళ్లే ఉత్సాహాన్నిచ్చే అంశంగా నేతలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన పీసీసీ కోర్ కమిటీ సభ్యులతో జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. సభలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పాటించాల్సిన వ్యూహాలు, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. కోర్టు ఆదేశాల మేరకు లిలిసెప్టెంబరు 30వ తేదీ లోపులిలి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా పద్ధతులు రూపొందించాలని నేతలు అభిప్రాయపడ్డారు. అలాగే, లిలిస్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ అమలులిలి అంశం కూడా సమావేశంలో కీలకంగా చర్చకు వచ్చింది. ఈ రిజర్వేషన్ల అమలులో తలెత్తే సవాళ్లపై చర్చించి, చట్టపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నేతలు చర్చించారు. ఇక, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగాలిలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, అందులో విజయాన్ని సాధించేందుకు ప్రత్యేక వ్యూహాలపై చర్చించింది. ఈ ఉప ఎన్నిక బాధ్యతను ముగ్గురు మంత్రులకు అప్పగించిన నేపథ్యంలో, ఆ నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా నిలవడానికి అవసరమైన కార్యాచరణను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వివరిస్తూ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఇక, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదుల మేరకు స్పీకర్ ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. మిగతా ఎమ్మెల్యేలకు కూడా ఒకటి రెండు రోజుల్లో నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఎలా స్పందించాలి? అనే అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

# ఓట్ చోరీపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

- లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్
- పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- బీసీ బిల్లులపై సుప్రీంకోర్టులో సవాల్‌కు నిర్ణయం
- కేసీఆర్ సవరణతో బీసీలకు తీరని అన్యాయం
- గాంధీభవన్ సమావేశంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి వి.నక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల భాజపాపై తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రాహుల్ చేపట్టిన ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇక తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు ం పార్టీ పరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై కూడా చర్చ జరిగింది. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, లిలి'గద్దీ ఛోడ్'లిలి ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేక లోగోను కూడా ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయని సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తీసుకొచ్చారు. ఆ అడ్డంకిని తొలగించేందుకు ఆర్డినెన్స్ తెచ్చామని" పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. "కేసీఆర్ తీసుకొచ్చిన చట్టాన్ని సవరించేందుకు ఆర్డినెన్సును తెచ్చాం. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీలకు మేలు జరగాల్సిందే," అని సీఎం అన్నారు. "రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలి,"అన్నారు రేవంత్. "కేసీఆర్ తీసుకొచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదు," అని వ్యాఖ్యానించారు. "90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపై సుప్రీంకోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించేందుకు ఇద్దరు న్యాయవాదులను నియమించాం," అని తెలిపారు. అందులోనే రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ బిల్లు అంశం కూడా ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీంకోర్టుకు వెళితే కేసు లిస్టులోకి రావడానికి ఎక్కువ సమయం పడుతుందని అన్నారు. "బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరతపై డ్రామాలు ఆడుతున్నారు," అని సీఎం విమర్శించారు. "యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అన్న మాటలే వాళ్ల అసలైన వైఖరిని చూపుతున్నాయి," అని ఎద్దేవా చేశారు. "యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్‌లను కలిశాను. యూరియా పంపిణీపై క్షేత్రస్థాయిలో మానిటరింగ్ పెంచాలని సూచించాను," అని సీఎం తెలిపారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి వి.నక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అమెరికా సుంకాల వ్యవహారం

## పోస్టల్ శాఖపై తీవ్ర ప్రభావం

## అమెరికాకు పోస్టల్ కన్‌సైన్‌మెంట్ల నిలిపివేత

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 :** అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది. అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం వెల్లడించింది. కొన్ని మినహాయింపులతో భారత్ అమెరికాకు తమ పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. భారత్‌పై పలు రకాల సుంకాల విధింపుల ఆదేశాలను అమెరికా ఈ నెల 29వ తేదీ నుంచి అమలులోకి తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే 800 డాలర్ల వరకూ విలువ చేసే సరుకులపై ఇప్పుడు ఉన్న డ్యూటీ- ఫ్రీ మినిమ్స్ రద్దుకు కూడా అమెరికా నిర్ణయించింది. ఈ క్రమంలో పోస్టల్ సర్వీసెస్‌ను భారతదేశం నిలిపివేసింది. ఈ మేరకు భారత పోస్టల్ విభాగం శనివారం అధికారిక ప్రకటన వెలువరించింది. 100 డాలర్ల వరకూ విలువచేసే లెటర్స్, డాక్యుమెంట్లు- , కానుకలు తప్పితే మిగిలినవి ఏవీ కూడా ఇక అమెరికాకు పోస్టు ద్వారా వెళ్లేందుకు వీలుండదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. మిత్రదేశం భారత్‌ను వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లు-గా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్‌మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో యూఎస్‌కు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆగస్టు 25 నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి.జులై 30న అమెరికా యంత్రాంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. 800 డాలర్ల విలువైన వస్తువులపై ఉన్న పన్ను మినహాయింపులను ఉపసంహరించుకుంది. ఫలితంగా అమెరికాకు వెళ్లే అన్ని పోస్టల్ సర్వీసులకు వాటి విలువతో సంబంధం లేకుండా సుంకాలకు లోబడి ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజా ప్రకటన వచ్చింది. 100 డాలర్ల విలువైన గిఫ్ట్ ఐటెమ్స్, లేఖలు, దస్త్రాలకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపు కొనసాగుతోంది. ఇప్పటికే బుకింగ్ పూర్తిచేసినవారికి రీఫండ్ సౌలభ్యం ఉంది. అలాగే సేవల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని వెల్లడించింది.

# అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.



# నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరి చిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజా రాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ- నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు.

# హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

## ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షూ।ఆఒ ఈఉక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు- చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

# అధికారిపై కక్షతో నీటిలో పురుగుల మందు

## విద్యార్థుల అస్వస్థతతో బయటపడ్డ బండారం

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్ట్ 23 :** అధికారిపై కక్షతో గురుకుల పాఠశాల సిబ్బంది తాగునీటిలో పురుగుల మందు కలిపడంతో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారంతా ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కలకలం రేపింది. పట్టణంలోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యా రు. గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారి బి.వెంకన్నపై కక్షసాధింపు చర్యలో భాగంగా సైన్స్ టీచర్ రాజేందర్‌తోపాటు- మరో ఇద్దరు ఉపాధ్యా యులు, వంట మనిషి నలుగురూ కలిసి తాగునీటి లో పురుగుల మందు కలిపినట్టు- విచారణలో తేలింది. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ కరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తదితరులు పరామర్శించారు. సైన్స్ టీచర్ రాజేందర్ తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విద్యార్థులు.. కలెక్టర్, ఎస్పీకి తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

## యువతి మృతి.. మరో వ్యక్తి గల్లంతు

**డెహ్రాడూన్, ఆగస్ట్ 23 :** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని థరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల దుర్ఘటనల్లో ఓ యువతి మృతి చెందింది. మరో వ్యక్తి జాడ తెలియకుండా పోయింది. ఈ జిల్లాలో ఇప్పటి పరిస్థితి గురించి అధికారులు శనివారం ప్రకటన వెలువరించారు. భారీ వర్షంతో ఈ పట్టణం అతలాకుతలం అయింది. అనేక చోట్ల ఇళ్ల వద్ద భారీ స్థాయిలో బురద మేటలు వచ్చి చేరాయి. అనేక మార్కెట్‌లలో అడుగుతీసి అడుగు వేయడానికి వీల్లేకుండా ఉంది. ప్రజలు ఎక్కడికక్కడ బందీ పరిస్థితిని ఎదుర్కొన్నారు.పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు- రాష్ట్ర విపత్కర పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపింది. వరద కాలువ తున్ని గధేర పొంగిపొర్లుతూ సమీపంలోని పిందార్ నదిలో ఉధృత రీతిలో చేరుకునే క్రమంలో మధ్యలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. దారి పొడవునా అనేక వాహనాలు బురదలో కూరుకుపొయ్యాయి. ఓ ప్రాంతంలో జరిగిన దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. వరద ల తీవ్రతకు ఓ వ్యక్తి కొట్టుకుపోయాడు. ఇప్పటికీ అనేక చోట్ల పలువురి ఆచూకి లేకుండా పోయింది. పరిస్థితిపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మహిళ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆదేశించారు.

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

- ఏం జరుగుతుందో అన్న రాజకీయ చర్చ
- ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బీఆర్ఎస్



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, ఇప్పుడు ఏమి జరగబోతుందనే అంశంపై రాజకీయంగా చర్చ జోరుగా సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అన్న ఉత్కంఠ అన్నిచోట్లా నెలకొంది. ముఖ్యంగా విపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ఈ ప్రక్రియను ఆసక్తిగా గమనిస్తోంది. స్పీకర్ నుంచి వచ్చే నిర్ణయం ఎలా ఉండబోతుందో అన్నది రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ మాత్రం ఉప ఎన్నికలు రావాలని ఆశిస్తోంది. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. మిగతా ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. అయితే, ఈ నోటీసుల్లో విచారణ కోసం ప్రత్యేకంగా సమయాన్ని పేర్కొనలేదన్న వార్తలు ఉన్నాయి.

### గడువులోపే స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారా?

ఇప్పటికే సుప్రీం కోర్టు, ఫిరాయింపుల కేసులపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గత జూలై 31న తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు ప్రకారం, ఆయా ఎమ్మెల్యేలపై విచారణను పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ం ఆ గడువులోపే స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారా? లేక ఆ ప్రక్రియను మరోసారి వాయిదా వేస్తారా? అన్నది చర్చనీయాంశమైంది. ఇక మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలు ఎమ్మెల్యేలు తాము ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లో కూడా పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కి చెందినవారిగానే ఉన్నారు. దీంతో, స్పీకర్ నిర్ణయం ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి మరింత పెరిగింది. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఇటీవల బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలలో ఐదుగురికి నోటీసులు జారీ చేశారు. వీరి విచారణ వచ్చే వారం ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. మొదటి విడత విచారణ ముగిశాక మిగిలిన ఐదుగురికి కూడా నోటీసులు పంపే అవకాశం ఉన్నది. ఈ మేరకు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన 10 మంది ఎమ్మెల్యేలు ం కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ న్యాయ నిపుణులతో సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయాలను తీసుకున్నారని సమాచారం. ప్రస్తుతం నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు ఏ విధంగా స్పందిస్తారన్నదే పెద్ద ప్రశ్న. ఇక గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాత్రం ఇప్పటికే తనకు నోటీసులు అందాయని స్పష్టం చేశారు.



## 5లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** బీజేపీ ఎంపీలు అయినప్పటికీ, రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అంశంపై శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని, తమ దృష్టికి వచ్చిన కొంతమంది పేదల జాబితాను మంత్రికి అందించామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకంలో రూ. 5 లక్షలతో ఇల్లు పూర్తవడం సాధ్యం కాదని, కనీసం రూ. 12 లక్షల వరకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో, అందులో దొంగలు పడుతున్నారన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనిక ఉద్యోగులకు కేటాయించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈటల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు సమస్యలను పరిష్కరించేందుకు ఈటల రాజేందర్ రాష్ట్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిసిన ఈటల, మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన ఇళ్లలో సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని వివరించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రికి అప్పగించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరగలేదని చెప్పారు. అలాట్మెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల భూములు దొంగల ఆక్రమణకు గురవుతున్నాయని అన్నారు.

### రూ.5లక్షలతో ఇల్లు పూర్తవడం సాధ్యం కాదు

ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి లేదని, కనీసం 12 లక్షల ఖర్చు అవుతుందని తెలిపారు. జవహర్‌నగర్‌లోని భూములు ప్రభుత్వానికి సంబంధించకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడ్డవని చెప్పారు. 30 ఏళ్లుగా ఉన్న ఇళ్లను కూల్చడం సరికాదని అభిప్రాయపడ్డారు. 60-80 గజాల్లో ఇల్లు నిర్మించిన వారు కటిక పేదలే కాక, ధనవంతులే కాదని అన్నారు. శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడం వల్ల సమావేశం ఏర్పాటు చేయలేకపోయినందుకు ఈటల బాధను వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోయినా, అవసరమైతే కేంద్రంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్రం, కేంద్రం మధ్య ఉన్న బాధ్యతలపై స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి తగదని స్పష్టం చేశారు. అంతేకాక, ఉప రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు కోసం పార్టీలు ఓట్లు అభ్యర్థించాల్సిన అవసరాన్ని ఈటల రాజేందర్ ప్రస్తావించారు. ఈ భేటీ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో పేదల ఇళ్ల సమస్య పరిష్కారానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కావాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తోంది.

## సహస్ర తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత

- కేసును తప్పదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం
- బాలుడిని ఉరితీయాలని డిమాండ్

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు- చేసుకుంది. సహస్ర తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోదించారు. కూతుర్ని హత్య చేసినట్లు- ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు.

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి చంపేశాడు

**సహస్ర హత్య కేసు వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి... పక్కాగా ప్లాన్ వేసి... ఎనిమిదేళ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క క్రికెట్ బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తుతో రాసి ఉంది. సహస్ర తమ్ముడు ఈ బ్యాట్‌తో రెగ్యులర్‌గా క్రికెట్ ఆడేవాడని, దాన్ని దొంగిలించాలనే ఉద్దేశంతోనే నిందితుడు సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు విచారణలో తేలినట్లు సీపీ తెలిపారు.






కిచెన్‌లో ఉన్న బ్యాట్ చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి, తన దగ్గర ఉన్న కత్తితో 18 సార్లు పొడిచి హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే, ఈ నేరాన్ని అంగీకరించకుండా ఉండేందుకు నిందితుడు రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు పోలీసులు తెలిపారు. చివరకు, అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, హత్యకు ఉపయోగించిన కత్తి ఆధారంగా అతన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహస్ర హత్యకేసు మిస్టరీ వీడింది. హత్యకేసు వివరాలను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపినది పక్కింటి పదో తరగతి చదువుతున్న బాలుడేనని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి, బాలుడిని విచారించామని... కానీ అతడు తనకేం తెలియదని అబద్ధంగా చెప్పినట్లు పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు అనేక మందిని విచారించామని, ఓ పిల్లవాడు క్లూ ఇచ్చినట్లు తెలిపారు. హత్య జరిగిన రోజు, ఆగస్ట్ 18న ఉదయం 8:30 నుండి 8:40 గంటల మధ్య నిందితుడు సహస్ర ఇంటి సమీపంలో తచ్చాడుతూ కనిపించాడని పిల్లవాడు చెప్పినట్లు వెల్లడించారు. దాంతో తమ అనుమానం బలపడిందని, బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా నిందితుడు స్కూల్‌కు సరిగా వెళ్లడం లేదని, ఓటీటీలో క్రైమ్ సినిమాలు, మిస్టరీ సీన్లు, యూట్యూబ్‌లో థ్రిల్లర్ వీడియోలు చూడడం అలవాటుగా పెట్టుకున్నాడని పేర్కొన్నారు. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతున్నాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప మిగతా కుటుంబ సభ్యులు ఉన్నారని, అదే రోజు తల్లి అతడిని ప్రశ్నించగా "తనకేం తెలియదు" అని అబద్ధం చెప్పినట్లు తెలిపారు. చివరికి ఒట్టు కూడా వేసినట్లు తల్లి చెప్పినట్టు వెల్లడించారు. రెండు నెలల క్రితం అతని చేతిలో మొబైల్ చూసి, "ఇది ఎక్కడిదీ?" అని తల్లి అడిగితే సమాధానం ఇవ్వలేదని పోలీసులు తెలిపారు. హత్య అనంతరం నిందితుడు ఇంటి బయట కత్తిని కడిగి లోపలికి వచ్చి, ప్యాంట్, టీషర్ట్‌తోనే స్నానం చేసి, ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని తెలిపారు. తమకు అనుమానం వచ్చిన తర్వాత నిందితుడి ఇంటిని తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని, కానీ అది హత్యకు సంబంధించినది కాదని చెప్పారు. అదే రోజు అతని పెంపుడు కుందేలు కూడా చనిపోయిందని, దానికి సంబంధించిన కథనాన్ని కూడా అతడు పోలీసులకు చెప్పినట్లు తెలిపారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేలు బతకలేదని చెప్పినట్లు పేర్కొన్నారు. కేవలం సహస్ర తమ్ముడి క్రికెట్ బ్యాట్ నచ్చడంతో దాన్ని దొంగిలించాలనే ఉద్దేశంతో స్కెచ్ వేశాడని, చోరీకి ప్రయత్నిస్తున్న సమయంలో సహస్ర చూసి అడ్డగించడంతో ఆమెను హత్య చేశాడని పోలీసులు వివరించారు.

## యూరియా కొరతపై హైడ్రామా

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరిద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్దం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

- దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
- నాలాలను రక్షించడంతో పాటు ఆక్రమణలు తొలగిస్తున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్టమైన అంశాలకు పరిష్కారం కనుగొనాలన్న దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జూలైలో "హైడ్రా" అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కార్యక్రమంలో మాట్లాడుతూ, సంస్థ పనితీరు మరియు భవిష్యత్తు దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. "హైడ్రా లాంటి ప్రత్యేకమైన సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది ఒక కొత్త ప్రోగ్రాం. అందుకే ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము ఫలితాల దిశగా సమర్థంగా ముందుకు వెళ్తున్నాం. తప్పులు జరిగితే వాటిని పరిశీలించి సరి చేస్తాం," అని ఆయన తెలిపారు. హైడ్రా ఏర్పాటుతోపాటు ప్రభుత్వం చట్టంలో మార్పులు చేస్తూ సంబంధిత అధికారాలను హైడ్రాకు అప్పగించిందని రంగనాథ్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ హైడ్రాకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. "నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేపట్టాం. మ్యాన్‌హోల్స్, నాలాలను మనమే స్వయంగా శుభ్రం చేయిస్తున్నాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ప్రస్తుతం చేస్తున్న పనులు రాబోయే 100 సంవత్సరాలకు ఉపయోగపడతాయి," అని కమిషనర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 65 శాతం చెరువులు మాయమయ్యాయని, పొల్యూషన్ వల్ల పలు సమస్యలు ఎదురవుతున్నా యని అన్నారు. "ఇవి నివారించేం దుకు చర్యలు తీసుకుంటున్నాం. 'ఈశా' పేరిట చెరువులను కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగానే నాలాలను కూడా నోటిపై చేసి ఆక్రమణలను నిరోధిస్తాం," అని ఆయన హెచ్చరించారు. బతుకమ్మకుం ట, కూకట్‌పల్లి చెరువుల అభివృద్ధి పనుల తర్వాత స్థానికులు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. హైడ్రా ఏర్పాటు అయి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. "తక్కువ మ్యాన్‌పవర్‌తో అధిక ఫలితాలు సాధించగలిగాం. ఇప్పటి వరకు 500 ఎకరాల భూములను ఆక్రమణల నుంచి కాపాడగలిగినందుకు గర్వంగా భావిస్తున్నాం," అని కమిషనర్ రంగనాథ్ చెప్పారు.



## తక్షణమే యూరియా సరఫరా చేయండి

**ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందని విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. యూరియా సరఫరా ఆలస్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పంటలపై ప్రతికూల ప్రభావం చూపే ముందు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి లబ్ధియైన యూరియా మొత్తాన్ని వెంటనే సరఫరా చేయాలని మంత్రి కోరారు. కనీసం 50 శాతం యూరియా ఈ వారంలోనే పంపించాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరిగేలా చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ అంశంపై స్పందించిన ఆర్ఎఫ్‌సిఎల్ ఎండీ అలోక్ సింగాల్, రాష్ట్రానికి అవసరమైన యూరియాను త్వరలోనే పూర్తిగా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాల దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 42,000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండగా, ఇంకా 6,543 మెట్రిక్ టన్నులు ఈ రోజు లోపల రానున్నాయని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీల్లో మరింతగా 37,877 మెట్రిక్ టన్నులు రాబోతున్నట్లు వివరించారు. యూరియా సరఫరా కోసం సంబంధిత సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు కొనసాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్, ఎన్ఎఫ్ఎల్ తెలంగాణ సేల్స్ మేనేజర్ రాజేశ్‌లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యూరియా కొరత, తదనుసంధాన అంశాలపై విస్తృత చర్చ జరిగినట్టు మంత్రి తెలిపారు.


## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కేటీఆర్ లేఖ



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ. 35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ. 101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించింద ని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరిం చారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ. 35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్పీ డీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలే కపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితా ల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం!



రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు.

సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ– 62రోజుల పాటు– చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతల ను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ– సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# మా పెళ్లికి తప్పక రండి..

## ఇదొక కొత్త తరహా సైబర్ క్రైమ్

- వెడ్డింగ్ ఇన్విటేషన్ కార్డ్ పేరుతో ఏపీకే ఫైల్
- క్లిక్ చేయగానే.. డేటా చోరీ
- అప్రమతంగా వ్యవహరించాలని సైబర్ నిపుణుల సూచనలు




**అమాయక ప్రజల ఖాతాల్లో డబ్బులు కాజేసేందుకు సైబర్ కేటుగాళ్లు ఎప్పుడూ కాచుకొని కూర్చుంటున్నారు. కొత్త మార్గాల్లో బురిడీ కొట్టించి ఖాతాదారుడికి తెలియకుండా సొమ్ము బదిలీ చేసుకుంటున్నారు. ఇలాగే మహారాష్ట్రలోని హింగోలీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగి మోసపోయారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఆగస్టు 30న వివాహం ఉందంటూ వాట్సప్ వేదికగా బాధితుడికి ఆహ్వానం అందింది. "పెళ్లికి రండి. ఆనందం అనే గేట్లు తెరిచే కీ ప్రేమ" అని ఒక సందేశాన్ని పంపి.. వెడ్డింగ్ ఇన్విటేషన్ కార్డ్‌ను ఒక ఫైల్ రూపంలో జతచేశారు. అదొక ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ (ఏపీకే). ఇక సదరు ఉద్యోగి ఆ ఫైల్‌ను క్లిక్ చేయగానే.. సైబర్ నేరగాళ్లు అతడి డేటా మొత్తాన్ని పొందారు. వెంటనే అతడి ఖాతాలోని రూ.1,90,000ను కాజేశారు. తర్వాత అసలు విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే హింగోలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ విభాగం కేసు దర్యాప్తు చేస్తోంది.**

**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** ఈ వెడ్డింగ్ ఇన్విటేషన్ స్కామ్ గత ఏడాది వెలుగులోకి వచ్చింది. దీనికింద పలువురు తమ డబ్బు పోగొట్టుకున్న ఘటనలు వెలుగుచూశాయి. సైబర్ నేరస్థులు గుర్తుతెలియని నంబర్లు, ఖాతాల నుంచి వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితరాలకు ఆహ్వాన పత్రికలు, డాక్యుమెంట్లు, వీడియోలు, లింకులు, ఫైళ్లు పంపిస్తారు. వీటిని ఎవరు పంపారన్న ఆసక్తితో క్లిక్ చేస్తే మన ప్రమేయం లేకుండానే ఫోన్‌లోకి ఏపీకే ఫైల్ రూపంలో ఉండే యాప్ డౌన్‌లోడ్ అవుతుంది. గ్యాలరీ, యాప్‌లలోని డేటా సహా అన్ని రకాల అనుమతుల్ని ఈ మాల్‌వేర్ దానంతట అదే తీసుకుంటుంది. మనకు తెలిసినవారి ఆహ్వానపత్రిక, వీడియో అని భావించి డౌన్‌లోడ్ చేస్తే ప్రమాదకర సాఫ్ట్‌వేర్‌లతో కూడిన యాప్‌లు ఇన్‌స్టాల్ అయి ఫోన్ హ్యాక్ అవుతుంది. తద్వారా నేరగాళ్లు పూర్తిగా వారి అధీనంలోకి తీసుకుని బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు బదిలీ చేసుకుంటారు. ఫోన్, కంప్యూటర్‌లోని వ్యక్తిగత ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బెదిరింపులకు దిగడం లాంటి నేరాలకు పాల్పడే ప్రమాదముంటుంది. వీటి బారిన పడకుండా అప్రమతంగా వ్యవహరించాలని సైబర్ నిపుణులు సూచనలు చేస్తున్నారు.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

- ఫోన్‌కు ఏదైనా ఫైల్ వచ్చినప్పుడు అది ఏ రకమో చివరి అక్షరాలు తెలియజేస్తాయి. ఉదాహరణకు వెడ్డింగ్ ఇన్విటేషన్ పేరుతో పీడీఎఫ్ ఫైల్ పంపిస్తే 'వెడ్డింగ్ ఇన్విటేషన్.పీడీఎఫ్' అని, ఏపీకే ఫైల్ అయితే 'వెడ్డింగ్ ఇన్విటేషన్.ఏపీకే' అని ఆంగ్ల అక్షరాల్లో ఉంటుంది. ఏపీకే అని ఉంటే డౌన్‌లోడ్ చేయవద్దు.
- తెలిసిన వ్యక్తుల నుంచి వచ్చిన సందేశమైనా.. ఒకసారి పరిశీలించాకే దాన్ని తెరవాలి.
- ఏపీకే ఫైళ్లపై క్లిక్ చేసినప్పుడు ప్రమాదకర ఫైల్ అని తెరపై కనిపిస్తుంది. వాటిని డౌన్‌లోడ్ చేయవద్దు.

# రూ.20 వాటర్ బాటిల్‌కు.. రూ.100 ఛార్జీలా?

## సర్వీస్ ఛార్జీలపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ :** హోటళ్లు, రెస్టారంట్లు ఆహార బిల్లులలో సర్వీస్ ఛార్జీలను కలిపి తీసుకోవడంపై దిల్లీ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధర వసూలు చేస్తున్నప్పుడు.. మళ్లీ కస్టమర్లపై సర్వీసు ఛార్జీల మోత ఎందుకని ప్రశ్నించింది. హోటళ్లు, రెస్టారంట్లలో సర్వీస్ ఛార్జీలు తప్పనిసరి కాదంటూ ఈ ఏడాది మార్చిలో దిల్లీ హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం తీర్పు వెలువరించింది. దీన్ని సవాల్ చేస్తూ నేషనల్ రెస్టారంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ హోటల్స్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్.. హోటళ్లు, రెస్టారంట్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "రెస్టారంట్లు తమవద్దకు వచ్చే కస్టమర్లపై మూడు విధాలుగా ఛార్జీలు వసూలుచేస్తున్నాయి. ఆహార పదార్థాలు విక్రయించడం, వాటిని సర్వ్ చేయడం, ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్నందుకు ఛార్జీలు విధిస్తున్నాయి. ఇప్పటికే మీరు (రెస్టారంట్లు) ఆహ్లాదకర వాతావరణం అందిస్తున్నామన్న కారణంతో ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలు వసూలుచేస్తున్నారు. అలాంటప్పుడు మళ్లీ సేవల కోసం సర్వీస్ ఛార్జీలు ఎలా తీసుకుంటారు? ఉదాహరణకు రూ.20 వాటర్ బాటిల్ ధర రెస్టారంట్లలో రూ.100 వసూలు చేస్తున్నారు. అప్పుడు కస్టమర్ మళ్లీ ఎందుకు సర్వీస్ ఛార్జ్‌ను కట్టాలి? రూ.20 ధర ఉన్న వాటర్ బాటిల్‌ను మెనూలో రూ.100గా పేర్కొన్నప్పుడు అదనంగా వసూలుచేస్తున్న రూ.80 ఎందుకో చెబుతున్నారా?" అని హైకోర్టు డివిజన్ బెంచ్ మండిపడింది.

### అదనపు ఛార్జీలను విధించే రెస్టారంట్లపై చర్యలు తీసుకోవాలి

హోటళ్లు, రెస్టారంట్లు బిల్లులలో సర్వీస్ ఛార్జీలు వసూలుచేయడాన్ని నిషేధిస్తూ వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ గతంలో చేసిన మార్గదర్శకాలను సవాలు చేస్తూ పలు రెస్టారంట్ సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లను మార్చిలో కోర్టు కొట్టేసింది. సర్వీస్ ఛార్జీలను వినియోగదారులు కచ్చితంగా చెల్లించేలా బిల్లులో వాటిని కలిపి ఇవ్వడం వారి హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. సర్వీస్ ఛార్జీలు చెల్లించాలా.. వద్దా..? అనే విషయాన్ని కస్టమర్ల విచక్షణకే వదిలేయాలని సూచించింది. ఈవిధంగా వినియోగదారులపై అదనపు ఛార్జీలను విధించే రెస్టారంట్లపై తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థకు సూచించింది. కొన్నిరకాల హోటళ్లు, రెస్టారంట్లలో వసూలుచేస్తున్న సర్వీస్ ఛార్జీలు.. పన్నుల కిందికి రావని కేంద్ర ప్రభుత్వం 2017లో ప్రకటించింది. వీటిని సేవా పన్నుగా పరిగణించడం పొరపాటేనని తెలిపింది. వాటి చెల్లింపులను వినియోగదారుడి అంగీకారానికే వదిలేస్తున్నట్లు అన్ని హోటళ్లలో బోర్డు ప్రదర్శించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం బిల్లులో సేవా రుసుము కాలమ్‌ను ఖాళీగా వదిలేయాలి. అయినప్పటికీ హోటళ్లు కస్టమర్లపై ఇష్టారాజ్యంగా సర్వీస్ ఛార్జీలు విధిస్తున్నాయి.




# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

## ఐదుగురు యాత్రికుల దుర్మరణం

**న్యూయార్క్, ఆగస్ట్ 23 :** అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు– బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు–చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# టెక్నికల్‌గా బిఆర్ఎస్‌లోనే ఉన్నా

- సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా
- నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల, ఆగస్ట్ 23 :** టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ–స్ పంపారని తెలిపారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ–సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ–సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ–సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ–సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.



# పదోతరగతి బాలికతో వివాహం..

## నిత్య పెళ్లికొడుకు కానిస్టేబుల్‌పై పోక్సో కేసు

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు ఇటీవల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.



# నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి

## మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్

- ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ సల్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** మాజీ మార్కెట్ చైర్మన్ సల్ల చంద్రారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్ తెలిపారు. ఈ మేరకు శనివారం చల్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మేడిపల్లి మాజీ ఉపసర్పంచ్ బండారి రవీందర్ హాజరై శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏవి రమణారెడ్డి, విహారిక కాలనీ అధ్యక్షులు సంఘపాక సుధాకర్, మదన్ మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, దంతూరి వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : జోగు అంజన్న



**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం ఆగస్టు 20 నుండి 31 వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాను సారము తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాహుల్ గాంధీ ఎంపీ కి ఈ ప్రభుత్వము ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఆరవ గ్యారెంటీగా ఉద్యమకారుల అంశాన్ని ప్రవేశపెట్టి 250 గజాల ఇంటి స్థలాన్ని నెలకు 25 వేల పెన్షన్ కల్పిస్తామని హామీ ఇచ్చినారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పోస్టు కార్డుల ద్వార రాహుల్ గాంధీ కి రాష్ట్రంలోని నలుమూలల నుండి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.




# ప్రొద్దుటూరు వాసికి నేషనల్ యూనిటీ అవార్డు

**వలిగొండ, రాజముద్ర న్యూస్ :** మండల పరిధిలోని పొద్దటూరు గ్రామానికి చెందిన కిపి రామకృష్ణ ముదిరాజ్ నేషనల్ యూనిటీ అవార్డు -2025 ఎంపిక సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే ముగింపు ఉత్సవాలలో భాగంగా పోలీస్ డిపార్ట్మెంటల్ సర్వీస్,సోషల్ సర్వీస్ చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర మాజీ పార్లమెంట్ మెంబర్,తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ చైర్మన్ పండ ప్రకాష్ ముదిరాజు చేతుల మీదుగా నేషనల్ యూనిటీ అవార్డు అందజేశారు.ఈ అవార్డు ప్రధానం చేసినందుకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ కి,టిసిసి ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ రాజనారాయణలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా సల్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

## పీర్జాదిగూడ రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షులు రాజిడి వెంకట్ రెడ్డి

- నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి

**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** మాజీ మార్కెట్ చైర్మన్ సల్ల చంద్రారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని పీర్జాదిగూడ నగర రెడ్డి ఐక్య వేదిక అధ్యక్షులు రాజిడి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం చల్ల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పీర్జాదిగూడ నగర రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షులు, సభ్యులు పాల్గొని శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చాడ సురేందర్ రెడ్డి, పలువురు రెడ్డి ఐక్య వేదిక సభ్యులు తదితరులు ఉన్నారు.

# మరో 50 రోజుల్లో సుంకాలపై ట్రంప్ కీలక ప్రకటన

## ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పోస్టు



**యూఎస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ బెదిరింపులకు పాల్పడుతూనే ఉన్నారు. ఫర్నిచర్ దిగుమతులపై సుంకాలు విధిస్తామని తాజాగా హెచ్చరించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. "అమెరికాలోకి వచ్చే ఫర్నిచర్‌పై మేం భారీస్థాయిలో టారిఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్వహిస్తున్నాం. 50 రోజుల్లో ఆ విచారణ పూర్తవుతుంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అయితే ఎంతమేరకు సుంకం విధిస్తారనే దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, మిషిగన్‌కు తిరిగి ఫర్నిచర్ పరిశ్రమను తిరిగి తీసుకురావడానికే ఈ చర్యలని పేర్కొన్నారు. యూఎస్‌లో ఫర్నిచర్, సంబంధిత పరిశ్రమలో జులై నాటికి 3,40,000 మంది ఉపాధి పొందుతున్నారు. 2000 సంవత్సరంతో పోల్చుకుంటే సగం మందే ఇప్పుడు ఆ రంగంలో పనిచేస్తున్నారు. ఇక, అగ్రరాజ్యానికి ఫర్నిచర్‌ను ఎగుమతి చేసే దేశాల్లో చైనా, వియత్నాం ముందువరుసలో ఉన్నాయి. 2024లో 25.5 బిలియన్ డాలర్ల విలువైన సామగ్రిని అమెరికా దిగుమతి చేసుకుందని గణాంకాలు వెల్లడించాయి. ఇప్పటికే స్టీల్, అల్యూమినియం, ఆటో, ఇతర రంగాలపై ట్రంప్ సుంకాలు వేశారు. ఫార్మా, చిప్స్, క్రిటికల్ మినరల్స్ దిగుమతులపై పలు విచారణలు జరుగుతున్నాయి. ఇక భారత్‌పై రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. సుంకాల్లో భారత్‌ను 'మహారాజ్'గా పేర్కొన్న ఆయన.. రష్యా నుంచి చమురు కొనడం ద్వారా లాభదాయక కార్యక్రమాన్ని భారత్ కొనసాగిస్తోందని ఆరోపించారు. అమెరికా తమ పైనే ఎక్కువ సుంకాలు విధించడంలో తర్కమేంటో అర్థం కావడం లేదని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ దెబ్బ.. 60 ఏళ్ల తర్వాత తొలిసారి తగ్గిన వలసలు

యూఎస్‌ని మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షలు.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో బంగారు భవిష్యత్తును తలుచుకుంటూ ఆ దేశానికి వెళ్లాలనుకునేవారి సంఖ్య తగ్గిపోతోంది. ఇదే విషయాన్ని ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య వలస జనాభా 15 లక్షలు తగ్గింది. దాంతో ఇమిగ్రెంట్స్ సంఖ్య 53.3 మిలియన్ల నుంచి 51.9 మిలియన్లకు పడిపోయింది. 1960 తర్వాత ఇలా వలసదారుల సంఖ్య క్షీణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇది అనూహ్య మార్పును సూచిస్తోందని ప్యూ రీసెర్చ్ సెంటర్ డెమోగ్రాఫర్ జెఫ్రె పస్సెల్ మీడియాకు వెల్లడించారు. ఈ క్షీణత లేబర్ మార్కెట్‌పై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశా రు. "అమెరికా జనాభాలో పనిచేసే వయసున్న వ్యక్తుల సంఖ్య పెరగడం లేదు. అలాంటప్పుడు ఈ దేశానికి వలసల నుంచే శ్రామికశక్తి లభిస్తుంది. ఈ శ్రామికశక్తి పెరగకపోతే.. ఆర్థిక వ్యవస్థకు కష్టమే" అని జెఫ్రె అభిప్రాయపడ్డారు. సరిహద్దుల నుంచి అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారి సంఖ్యను కట్టడి చేసేందుకు బైడెన్ హయాంలో చర్యలు తీసుకోవడంతో 2024 నుంచే ఈ మార్పు కనిపిస్తున్నప్పటికీ.. ట్రంప్ కఠిన వైఖరితో అది భారీగా పెరిగింది. అనధికారిక వలసల సంఖ్య కూడా తగ్గిందని నివేదిక పేర్కొంది. మాస్ డిపోర్టేషన్లు, బహిష్కరణను తప్పించేందుకు ఉన్న రక్షణలు తొలగించడమూ ఈ సంఖ్య తగ్గడానికి కారణమని వెల్లడించింది.

# ధర్మస్థల కేసులో.. తప్పుదోవ పట్టించేవారిపై కఠిన చర్యలు

## డిప్యూటీ సీఎం శివకుమార్



**కర్ణాటక :** కర్ణాటకలోని పుణ్యక్షేత్రమైన ధర్మస్థలలో వందల మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని ప్రకటించుకున్న పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై రాష్ట్ర ఉపముఖ్య మంత్రి డీ కే శివకుమార్ స్పందించారు. రెండు దశాబ్దాలుగా ' హత్యలు, అత్యాచారాలు, ఖననాలు' జరిగినట్లు తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ సీఎం శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా ఈ కేసులో తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన విషయంపై ప్రశ్నించగా .. తను మాట్లాడిన తర్వాతే భాజపా నేతలు ఈ విషయంపై మాట్లాడుతున్నారని అన్నారు. ధర్మస్థల దేవాలయం, సంస్థలకు నాయకత్వం వహిస్తున్న కుటుంబం సీఎం సిద్ధరామయ్యను కలిసి దర్యాప్తును స్వాగతించినట్లు తెలిపిన విషయాన్ని చెప్పారు. ఈ కేసులో తప్పుదోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సీఎం, హోంమంత్రి తెలిపిన విషయాన్ని తెలిపారు. తమ ప్రభుత్వం న్యాయం పక్షాన నిలబడుతుందని వ్యాఖ్యానించారు. మతరాజకీయాలు చేయాలనుకోవడం లేదని శివకుమార్ అన్నారు. ధర్మస్థల ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర జరిగిందని, దర్యాప్తులో నిజానిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

### అసలు ఏం జరిగిందంటే?

కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థలలో వందల మృతదేహాల ఖననం ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ మృతదేహాలను తానే పూడ్చిపెట్టానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు, ముసుగు వ్యక్తి భీమాను తాజాగా సిట్ అధికారులు అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. ధర్మస్థల పరిసరాల్లో 100కు పైగా శవాలు పూడ్చిపెట్టానని చెప్పిన భీమా చివరకు వాటి ఆనవాళ్లు చూపకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

## మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 :** బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు– సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు– తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు– బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# 'సల్వా జుడుం'పై తీర్పు నాది కాదు.. సుప్రీం కోర్టుది : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి




**న్యూఢిల్లీ :** దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడుం తీర్పుపై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. కులగణన అవసరమని పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డారు. "కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నాది తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం" అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

### వ్యక్తుల మధ్య పోటీ కాదు..

"ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు.

### అంతరాయం ఓ నిరసనే..

పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా. " అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.



# 'ధర్మస్థల' కేసులో కీలక మలుపు.. ఆ ముసుగు వ్యక్తి అరెస్టు

**బెంగళూరు:** కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థలలో వందల మృతదేహాల ఖననం ఆరోపణల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ మృతదేహాలను తానే పూడ్చిపెట్టానని ప్రకటించుకున్న ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు, ముసుగు వ్యక్తి భీమాను తాజాగా సిట్ అధికారులు అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే.ధర్మస్థల పరిసరాల్లో 100కు పైగా శవాలు పూడ్చిపెట్టానని చెప్పిన భీమా చివరకు వాటి ఆనవాళ్లు చూపకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. నేడు ముసుగు వ్యక్తిని కోర్టులో హాజరుపర్చనున్నారు. ఇక, ఈ కేసులో తప్పుడు ఆరోపణలు చేసిన బెంగళూరు మహిళ సుజాత భట్‌ను కూడా పోలీసులు అరెస్టు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. వైద్య విద్య చదివే తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థల వెళ్లి అదృశ్యమైందంటూ ఆమె ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే, అదంతా కట్టుకథేనని తాజాగా ఆమె పేర్కొన్నారు. దీంతో ఆమె ఇంటికి పోలీసులు శనివారం వెళ్లారు. విచారణ అనంతరం ఆమెను అదుపులోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

### ఏంటీ కేసు వివాదం..

దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలున్నట్లు పేర్కొనడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతంలోకి వెళ్లిపోయామని, చేసిన తప్పు వెంటాడటంతో ఇప్పుడు బయటకు వచ్చి ఫిర్యాదు చేశానని అతడు చెప్పాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సిట్ ఏర్పాటుచేసింది. దీనిపై విచారణ జరిపిన ప్రత్యేక దర్యాప్తు బృందం.. పారిశుద్ధ్య కార్మికుడు చెప్పినచోట తవ్వకాలు జరపగా కొన్ని కళేబరాలు బయటపడ్డాయి. ఈ క్రమంలోనే ఇటీవల అతడు మాట మార్చి ట్విస్ట్ ఇచ్చాడు. 'నాకు ఒకరు పుర్రెను ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వాలని సూచించారు. న్యాయస్థానంలో అర్జీ కూడా వారే వేయించారు. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉంటున్నా' అని తెలిపాడు. దీంతో ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఈ నేపథ్యంలోనే అతడిని విచారించిన దర్యాప్తు బృందం.. తాజాగా అరెస్టు చేసింది.

# లార్డ్స్‌లో చెమటోడ్చిన విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా ఆస్ట్రేలియాతో మూడు వన్డేలు ఆడనుంది. ఈ సిరీస్ అక్టోబర్ 19 నుంచి జరగనుంది. ఈ నేపథ్యంలో భారత జట్టు తరఫున వన్డేల్లో పునరాగమనం కోసం టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇందులో భాగంగా లార్డ్స్‌లోని ఇండోర్ నెట్స్‌లో అతడు దాదాపు రెండు గంటలపాటు బ్యాటింగ్‌లో సాధన చేశాడు. ఈ క్రమంలో అతడు స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇంతకు ముందే టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అలాగే వీరిద్దరూ ఇటీవలే టెస్ట్ క్రికెట్‌కూ తమ రిటైర్మెంట్ ప్రకటించారు. ప్రస్తుతం రో–కో ద్వయం కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ వరకు వీరిద్దరూ టీమ్‌లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌ల తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వీటిని తాజాగా.. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఖండించాడు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న శుక్లాను.. సచిన్ తెందూల్కర్‌లా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి ప్రత్యేకంగా ఫేర్‌వెల్ నిర్వహిస్తారా.. అని హోస్ట్ ప్రశ్నించాడు. దీనిపై అతడు కాస్త తీవ్రంగానే స్పందించాడు. 'వారు ఎప్పుడు రిటైర్ అవుతున్నారు? రోహిత్, విరాట్ ఇప్పటికీ వన్డేల్లో ఉన్నారు. ఇంకా ఆడుతున్నారు కదా! అప్పుడే ఫేర్‌వెల్ గురించి మాట్లాడటం ఎందుకు? విరాట్ ఇంకా ఫిట్‌గా ఉన్నాడు. రోహిత్ శర్మ అద్భుతంగా పరుగులు రాబడుతున్నాడు..' అని రాజీవ్ శుక్లా సమాధానం చెప్పాడు.




## శుభ్‌మన్ గిల్‌కు వైరల్ ఫీవర్

### దులీప్ ట్రోఫీకి దూరం



ఐదు రోజుల్లో దులీప్ ట్రోఫీ.. ఆపై పది రోజులకే ఆసియా కప్ మొదల వుతుంది. మొన్నటివరకూ ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో దుమ్మురేపిన శుభ్‌మన్ గిల్ టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా మారాడు. ఇంత లోనే అభిమానులకు బ్యాడ్ న్యూస్. దులీప్ ట్రోఫీకి దూరమైనట్లు తెలుస్తోంది. అలాగే ఆసియా కప్ బరిలోకి దిగడం పైనా అనుమానాలు వస్తున్నాయి. తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడినట్లు కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే రక్త నమూనాలను బ్లడ్ టెస్టుకు పంపినట్లు సమాచారం. ఆ రిపోర్ట్ బీసీసీఐ వద్దకు చేరిందని.. దీంతో దులీప్ ట్రోఫీ నుంచి అతడికి మినహాయింపు దక్కిందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. నార్త్ జోన్ జట్టు సారథిగా తొలుత గిల్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అతడికి బదులు వైస్ కెప్టెన్‌గా ఉన్న అంకిత్ కుమార్ జట్టును నడిపించే అవకాశాలు ఉన్నాయి.

#### మరి ఆ టోర్నీ సంగతి?

ఆసియా కప్ కోసం ఇప్పటికే భారత స్క్వాడ్‌ను ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో టీమ్ఇండియా బరిలోకి దిగనుంది. గిల్‌ను వైస్ కెప్టెన్‌ను చేసింది. ఆసియా కప్ కోసం భారత్ సెప్టెంబర్ ఆరంభంలోనే యూఏఈకి పయనం కానుంది. సెప్టెంబర్ 5న తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది. ఆలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి అవాంతరం లేకుండా దుబాయ్ చేరుకుంటాడు. ఎలాగూ దులీప్ ట్రోఫీలో అతడు ఆడటం లేదు. ఆసియా కప్‌లో భారత్ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడాల్సిఉంది. దీంతో ఫిట్‌నెస్‌ను అందుకోవడానికి గిల్‌కు ఇంకా చాలా సమయం ఉంది. కాబట్టి, ఆసియా కప్ నుంచి గిల్ వైదొలగడం దాదాపు అసాధ్యమే. అయితే, వైరల్ ఫీవర్ టెస్టు ఫలితాలను బట్టి బీసీసీఐ నిర్ణయం తీసుకొనే అవకాశం లేకపోలేదు.

## నా టీమ్‌లో శ్రేయస్ అయ్యరే కెప్టెన్

### టీమ్ ఇండియా మాజీ క్రికెటర్



ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 19న 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించారు. కానీ అందులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. అయితే టీమ్ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానల్ వేదికగా ఆసియా కప్‌నకు తన సొంత టీమ్‌ను ప్రకటించాడు. అందులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు కల్పించడమే కాకుండా.. అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాడు. 'యశస్వి జైస్వాల్‌కు కచ్చితంగా ఆసియా కప్‌లో స్థానం కల్పించాల్సిందే. ఎందుకంటే అతడు టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్‌లో భాగమైతేనే బాగుంటుంది. అక్కడ స్థానం కల్పించి, ఆసియా కప్‌లో జట్టు నుంచి దూరంగా పెట్టడం సరికాదు. అలాగే నేను రుతురాజ్ గైక్వాడ్‌ను స్క్వాడ్‌లోకి తీసుకుంటా. అతడికి వైస్ కెప్టెన్సీ కూడా ఇస్తా. అతడు గువహటి వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మీద సెంచరీ సాధించాడు. అతడి ఆటలో నిలకడ ఉంది. వీరిద్దరూ ఓపెనర్లుగా వస్తారు' అని ఆకాశ్ చోప్రా వెల్లడించాడు. అలాగే తర్వాతి స్థానాల్లో తాను ఎవరికి స్థానం కల్పిస్తాడో కూడా వివరించాడు. 'మూడో స్థానంలో కేఎల్ రాహుల్ ఆడతాడు. అతడు అవసరమైతే ఓపెనింగ్ చేయగల డు. డౌన్ ది ఆర్డర్ కూడా ఆడగలడు. అలాగే వికెట్ కీపింగ్ కూడా చేయగలడు. శ్రేయస్ అయ్యర్‌కు నాలుగో స్థానం కల్పిస్తాను. ఇంకా కెప్టెన్సీ కూడా అతడికే. అలాగే అయిదో స్థానంలో రిషభ్ పంత్ ఉంటాడు. ఇక ఆరో స్థానంలో నితీశ్ కుమార్ రెడ్డిని ఆడిస్తాను. అతడు హార్దిక్ పాండ్యకు ప్రత్యామ్నా యం. ఇంకా ఏడు, ఎనిమిదో స్థానాల్లో కృనాల్ పాండ్య, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌కు వస్తారు. ఐపీఎల్‌లో ప్రదర్శన ఆధారంగా కృనాల్ పాండ్యకు జట్టులో స్థానం ఉండాల్సిందే. ఇక వాషింగ్టన్ సుందర్ వల్ల బ్యాటింగ్‌లో డెప్త్ పెరుగుతుంది' అని ఆకాశ్ చోప్రా వివరించాడు. బౌలర్ల విషయంలోనూ అతడు తన ఎంపిక గురించి తెలిపాడు. 'తొమ్మిదో స్థానంలో రవి బిష్ణోయ్ ఆడతాడు. పది, పదకొండో స్థానాల్లో ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ ఆడతారు. సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, యజ్వేంద్ర చాహల్, ఖలీల్ అహ్మద్ తదితరులు రిజర్వ్‌లో ఉంటారు' అని ఆకాశ్ చోప్రా తన జట్టును ప్రకటించాడు. అయితే అతడు తన టీమ్‌లో సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్‌కు స్థానం కల్పించకపోవడం గమనార్హం.



## నచ్చకపోతే మా ఉత్పత్తులు కొనకండి

### ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ కౌంటర్

**న్యూఢిల్లీ:** రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కేంద్ర విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు. భారత్‌తో ఏదైనా సమస్యఉంటే.. ఇక్కడి ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రముఖ దినపత్రిక ఎకనామిక్ టైమ్స్ ఆధ్వర్యంలో శనివారం దిల్లీలో జరిగిన 'వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు చేయడం వల్ల భారత్‌పై వస్తోన్న విమర్శల అంశాన్ని ప్రస్తావించారు. "భారత్–అమెరికా వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. అయితే, మాకంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. మా రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడమే మాకు ప్రధానం. దీనిపై మేం రాజీపడే ప్రసక్తే లేదు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నం చేయడం హాస్యాస్పదం. నిజంగా మీకు భారత్‌తో సమస్య ఉంటే.. మా చమురును, శుద్ధి చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకండి. వాటిని కొనాలని మిమ్మల్ని ఎవరూ బలవంతం చేయట్లేదు. మీకు నచ్చకపోతే కొనకండి" అని జైశంకర్ అన్నారు. అంతేగాక, ట్రంప్ అదనపు సుంకాలు ప్రకటించడానికి ముందే.. రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తాము ఎలాంటి చర్చలు జరపలేదని వెల్లడించారు. దేశ ప్రయోజనాలతో పాటు ప్రపంచ అవసరాలను దృష్టిలోఉంచుకునే తాము మాస్కో నుంచి చమురును కొనుగోలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. "2022లో చమురు ధరలు భగ్గుమన్నాయి. దీంతో అంతర్జాతీయంగా ఆందోళన నెలకొంది. అప్పుడు రష్యా చమురును భారత్ కొనాలనుకుంటే అందులో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎందుకంటే దానివల్లే చమురు ధరలు స్థిరీకరిస్తాయని అందరికీ తెలుసు" అని జైశంకర్ వివరించారు. మాస్కోతో తాము వాణిజ్యం పెంచుకోవాలని అనుకుంటున్నట్లు విదేశాంగమంత్రి తెలిపారు. అయితే ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై ఇప్పటికే తమ వైఖరి స్పష్టంగా తెలియజేశామని, ఆ దేశాల మధ్య ఉద్రిక్తతలు త్వరగా చల్లారని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టంచేశారు.

#### ఇలాంటి అధ్యక్షుడిని చూడలేదు..

ఈసందర్భంగా ట్రంప్ విదేశాంగ విధానం గురించి జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడినీ గతంలో మనం చూడలేదు. ఒక్క భారత్ విషయంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం.. అనాదిగా వస్తున్న సంప్రదాయ పద్ధతులకు చాలా దూరంగా ఉంది. ఇక, వాణిజ్య అంశాలతో పాటు వాణిజ్యేతర వ్యవహారాలకూ టారిఫ్‌లను వినియోగించడం కాస్త కొత్తగా అనిపిస్తోంది" అని కేంద్రమంత్రి అన్నారు.



### బౌలింగ్ కోసం ఆ మూడింటినీ

## బుమ్రా వదిలేశాడు : భరత్ అరుణ్

జస్‌ప్రీత్ బుమ్రా పేరు చెప్పగానే మనకు అతడి యూనిక్ యాక్షన్, సర్రున దూసుకొచ్చే బంతులే గుర్తుకు వస్తాయి. అయితే దీని కోసం బుమ్రా ఎంతో కష్టపడ్డాడు. ఎన్నో త్యాగాలు చేశాడు. బౌలింగ్‌లో మరింత వేగం కోసం తనకిష్టమైన మూడు ఆహారాలనూ వదిలేశాడు. ఈ విషయాన్ని టీమ్ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ తెలిపాడు. అలాగే బుమ్రా బౌలింగ్ యాక్షన్ వల్ల అతడి శరీరం చాలా ఒత్తిడికి గురైంది. దీంతో అతడి కోసం ప్రత్యేక ప్లాన్‌ను సిద్ధం చేశానని అప్పటి రోజులను భరత్ గుర్తుకు తెచ్చుకున్నాడు. 'ఫిట్‌నెస్ అనగానే మనకు విరాట్ కోహ్లీ గుర్తుకు వస్తాడు. కానీ ఈ విషయంలో జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఏం తక్కువ కాదు. 2013లో బుమ్రా అండర్–19 క్యాంప్‌లో భాగంగా సెలెక్షన్ కోసం ఎన్‌సీఏకు వచ్చాడు. అతడు తుది జట్టులో లేడు. కానీ నేషనల్ క్రికెట్ అకాడమీ క్యాంప్‌నకు వచ్చిన 30 మంది సభ్యుల్లో ఉన్నాడు' అని భరత్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు. 'అప్పట్లో బుమ్రా మరీ వేగంగా బంతులేయలేకపోయాడు. దీంతో మేం ఫిజియో, స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో మాట్లాడాం. మేమంతా అతడి యాక్షన్ జోలికి వెళ్లకూడదనుకున్నాం. ఎందుకంటే అది యూనిక్ యాక్షన్. దాంతో చాలా పేస్ జనరేట్ చేయొచ్చని మాకు అనిపించింది. కానీ అదే సమయంలో ఆ యాక్షన్ వల్ల అతడి శరీరం మీద తీవ్రమైన ఒత్తిడి పడుతుందని గుర్తించాం' అని భరత్ పేర్కొన్నాడు. ఆ సమయంలో బుమ్రాతో తాము మాట్లాడిన విషయాన్ని వెల్లడించాడు. 'మేం బుమ్రాను పిలిచి అతడితో మాట్లాడాం. ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ఫిజికల్‌గా కూడా ఫిట్‌గా ఉండాలని అతడికి సూచించాం. డైట్, వ్యాయామం, చేయాల్సిన త్యాగాల గురించి వివరించాం. బుమ్రా కూడా వెంటనే తనను తాను మార్చుకున్నాడు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ప్రారంభించాడు. జిమ్‌లో వర్క్ అవుట్లు మొదలు పెట్టాడు. అచ్చం విరాట్ కోహ్లీలానే ఫిట్‌నెస్ కోసం అంకితభావంతో కృషి చేశాడు. బుమ్రాకు బర్గర్లు, పిజ్జాలు, మిల్క్‌షేక్స్ అంటే చాలా ఇష్టం. కానీ వాటిని మరుక్షణమే వదిలేశాడు. రుచికరమైన ఆహారం కంటే.. తనకు బౌలింగే ఇష్టం అని చాటి చెప్పాడు' అని భరత్ అరుణ్ గుర్తుచేసుకున్నాడు. టీమ్ఇండియా ఇటీవలే ఇంగ్లాండ్‌లో పర్యటించింది. అందులో భాగంగా అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. అయితే వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లే ఆడాడు. వీటిలో 14 వికెట్లు పడగొట్టాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రకటించిన భారత జట్టులో కూడా బుమ్రా స్థానం సంపాదించాడు.

## ప్రియతో ప్రేమ అలా మొదలయ్యింది : రింకు సింగ్



ప్రజల కోసం గళమెత్తే యువ రాజకీయ నాయకురాలు ఆమె.. స్టేడియంలో సిక్సుల మోత మోగించే దూకుడైన ఆటగాడు అతడు.. భిన్న నేపథ్యం ఉన్న వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించింది. వారి అందమైన ప్రేమ కథను భారత క్రికెటర్ రింకు సింగ్ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 2022లో కొవిడ్ సమయంలో ముంబయిలో ఐపీఎల్ మ్యాచ్ జరిగిన ప్పుడు ప్రియ సరోజ్‌తో ప్రేమ మొదలైనట్లు వెల్లడించారు. మ్యాచ్ కోసం తాను ముంబయి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజీలో ప్రియా సరోజ్ ఫొటోను చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. చూడగానే తనే నాకు సరైన భాగస్వామి అనిపిం చిందని.. కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం చాలలేద న్నాడు. కొన్ని రోజులకు తన ఇన్‌స్టాగ్రామ్‌లోని ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించి.. తనకు మెసేజ్ చేశానని అన్నారు. అప్పటినుంచి ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లమ న్నారు. అలా కొంతకాలం గడిచాక కలిసి జీవితాన్ని పంచు కోవాలనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలిపాడు. అనంతరం ప్రియ ఎంపీగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం ఏమార్పు రాలేదని రింకూ తెలిపాడు. అయితే ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ.. వారి సమస్య లు తెలుసుకుంటూ ఉండడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటుండడం, తాను కూడా మ్యాచ్‌లలో బిజీగా ఉండడం వల్ల మాట్లాడుకోవడానికి ఎక్కువ సమయం దొరకదని అన్నాడు. కాబట్టి రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని తెలిపాడు. వ్యక్తిగత, వృత్తికి సంబంధించిన విషయాలు మాట్లాడుకుంటూ.. అవసరమైన సమయంలో తగిన సల హాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని అన్నాడు. ఇటీవల జరిగిన తన నిశ్చితార్థానికి బాలీవుడ్ నటుడు, కోల్‌కతా నైట్ రైడర్స్ యజమాని షారుఖ్ ఖాన్‌ను ఆహ్వానించానని రింకూ తెలిపాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా ఆయన రాలేకపోయారన్నాడు.

#### ఎంపిక అవుతానని అనుకోలేదు : రింకు సింగ్

'ఆసియా కప్ స్క్వాడ్‌లో ఉంటానని అనుకోలేదు. గతేడాది ప్రదర్శన గొప్పగా లేదని తెలుసు. కానీ, నేను ఎంపిక కాకపోయినా పెద్దగా బాధపడేవాడినికాదు. అయితే, సెలక్టర్లు నాపై నమ్మకం ఉంచారు. అదెంతో ఆత్మవిశ్వాసం పెంచింది. ఇప్పుడు యూపీ టీ20 లీగ్‌లో నిబ్బరంగా ఆడగలుగుతున్నా" అని రింకు సింగ్ వెల్లడించాడు.

### అప్పుడు సచిన్ సలహాను వినలేదు..

## ఇప్పటికీ చింతిస్తా : రాహుల్ ద్రవిడ్



రాహుల్ ద్రవిడ్ – సచిన్ తెందూల్కర్ కలిసి టెస్టుల్లో భారీ భాగస్వామ్యాలు నిర్మించిన సందర్భాలెన్నో. సచిన్‌ను ప్రత్యర్థి బౌలర్లు రెచ్చగొట్టి పెవిలియన్‌కు చేరుస్తారేమో కానీ.. ద్రవిడ్ ముందు మాత్రం వారి పప్పులు ఉడకవు. తనంతటతానే ఔటైతే తప్పితే రాహుల్‌ను అడ్డుకోవడం ఎంతటి బౌలర్‌కైనా కష్టసాధ్యమే. ద్రవిడ్‌కు బౌలింగ్ చేసి వారే నీరసపడిపోవాల్సిందే. అందుకే అతడిని 'ది వాల్' అంటూ క్రికెట్ ప్రేమికులు పిలుస్తారు. అయితే, తన కెరీర్‌లో చేసిన పొరపాటును ఎప్పటికీ మరిచిపోలేనని.. సచిన్ ఇచ్చిన సలహాను కూడా పట్టించుకోలేదని గుర్తు చేసుకున్నాడు. అదీనూ 2011 ఇంగ్లాండ్ పర్యటన సందర్భంగా కావడం గమనార్హం. రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో ద్రవిడ్ తన అనుభవాలను పంచుకున్నాడు. "నా కెరీర్‌లో డీఆర్‌ఎస్‌ను ఒకసారి సరిగా వాడుకోలేదని ఇప్పటికీ చింతిస్తా. అదీ 2011లో మేం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాం. ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో జేమ్స్ అండర్సన్ బంతిని ఆడా. అప్పుడు ఏదో శబ్దం వచ్చినట్లు అనిపించింది. కానీ, అది బ్యాట్‌ను తాకలేదని భావించా. కొన్నిసార్లు బ్యాటర్‌కు అలా అనిపించడం సహజమే. బయట నుంచి చాలా శబ్దం వస్తోంది. అందుకే, నాకు అనిపించలేదు. సైమన్ టౌఫెల్ ఔట్‌గా ఇచ్చాడు. వెంటనే సచిన్ వద్దకు వెళ్లా. సైమన్ మంచి అంపైర్. అతడు పొరపాటుగా ఇవ్వడని భావించా. సచిన్ మాత్రం ఏదో శబ్దం వచ్చిందని చెప్పాడు. ఆ బంతిని కొట్టావు అని అన్నాడు. కానీ, నాకు మాత్రం అలా అనిపించలేదు. డీఆర్‌ఎస్ తీసుకోకుండా డగౌట్‌కు వెళ్లిపోయా. కానీ, సమీక్షలో బంతి వికెట్లకు దూరంగా వెళ్లింది. ఆ శబ్దం మాత్రం నా షూలేస్‌కు బ్యాట్ తాకడంతో వచ్చింది" అని ద్రవిడ్ వెల్లడించాడు.



## అనిల్ అంబానీ కంపెనీల్లో సీబీఐ సోదాలు

ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీకి మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంక్ మోసం కేసులో రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్‌కు సంబంధించిన కంపెనీలు, ఇతర ప్రాంతాల్లో సీబీఐ శనివారం సోదాలు చేపట్టిందని సంబంధిత అధికారులు మీడియాకు వెల్లడించారు. అనిల్ గ్రూప్ కంపెనీలు పలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని అవకతవకలకు పాల్పడ్డాయనే ఆరోపణలపై ఆయనపై కేసు నమోదైంది. దాంతో ఇప్పటికే ఆయన కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండు వారాల క్రితం ఆయన్ను 10 గంటల పాటు ప్రశ్నించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ.2వేల కోట్ల మేర మోసం కేసులో తాజాగా సీబీఐ సోదాలు నిర్వహించింది. నష్టాల్లో చిక్కుకున్న టెలికాం సంస్థ రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) తీసుకున్న రుణాన్ని కొన్ని నెలల క్రితం మోసపూరిత చర్య అని ఎస్‌బీఐ నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం.. ఏదైనా ఒక బ్యాంకు, ఒక ఖాతాను 'మోసపూరితమైంద'ని వర్గీకరించాక, ఆ విషయాన్ని 21 రోజుల్లోగా ఆర్‌బీఐకి తెలపాలి. కేసును సీబీఐ/పోలీసులకు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే సీబీఐ కేసు నమోదు చేసింది. ఇక ఈడీ ప్రాథమిక నివేదిక ప్రకారం.. 2017 నుంచి 2019 మధ్యకాలంలో యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3 వేల కోట్ల రుణాలను అనిల్ అంబానీ కంపెనీలు అనుమానాస్పద రీతిలో దారి మళ్లించాయి. ఆ బ్యాంక్ మాజీ ప్రమోటర్లకు లంచం ఇచ్చారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ అంశంలో యెస్ బ్యాంక్ మాజీ ఎండీ ప్రమోటర్ రాణా కపూర్‌పై దాఖలైన మనీలాండరింగ్ కేసులో భాగంగా 2020లో అనిల్ అంబానీ ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యారు. అదేతరహాలో మరో రూ.14వేల కోట్లు ఇతర బ్యాంకుల్లో మోసానికి పాల్పడినట్లు అధికారులు వెల్లడించారు.

www.rajamudranews.com
రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక



# రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

## నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా

### తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు-న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు-డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.

# కాంతారా ప్రీక్వెల్ ద్వారా వందకోట్లపై దృష్టి




కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷-జగైట్ చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.

# కింగ్డమ్ నుంచి అన్నా.. పాట విడుదల




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.



# ఎమోషనల్‌గా 'బ్యూటీ' టీజర్..

అంకిత్ కొయ్య, నీలఖి కాంబోలో రాబోతున్న మూవీ 'బ్యూటీ'. ఈ చిత్రాన్ని వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తుండగా.. గీతా సుబ్రమణ్యం దర్శకత్వం తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్ విడుదలై అందరినీ ఆకట్టుకుంటోంది. 'బ్యూటీని కన్నావ్ అమ్మా నువ్వు' అంటూ హీరోయిన్ పరిచయం, 'ఆ బైక్ ఎంత ఉంటుందంటావ్?.. మన కారు సంవత్సరం ఈఎంఐ ఎంత ఉంటుందో.. ఆ బైక్ అంత ఉంటుంది' అనే డైలాగ్‌తో మిడిల్ క్లాస్ కలల్ని, కష్టాల్ని చూపించారు. సెప్టెంబర్ 19న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు వెల్లడించాడు.

# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం

## తండ్రి కమల్ గురించి శృతిహాసన్





సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండెడ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే – కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టె-క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు-స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.





# భారీ పోరాటంతో బరిలోకి

ఇటీవలే 'వార్ 2' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడు మళ్లీ ప్రశాంత్ నీల్ సినిమా కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న ఈ బహుభాషా చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఇప్పటికే కొంత మేర చిత్రీకరణ చేసుకున్న ఈ సినిమా వచ్చే నెల తొలి వారం నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకోనున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో నెలకు పైగా సాగనున్న ఈ సుదీర్ఘ షెడ్యూల్‌లో తారక్‌పై భారీ పోరాట ఘట్టాన్ని చిత్రీకరించనున్నట్లు సమాచారం. దీని కోసం చిత్ర బృందం ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ శక్తిమంతమైన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్' పేరుతో వచ్చే ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఇందులో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణి నటించనుంది.



# కమిట్‌మెంట్ సమస్యలు ఎదుర్కొన్నాను

## కల్యాణి ప్రియదర్శన్

మలయాళ బ్యూటీ కల్యాణి ప్రియదర్శన్ భాషతో సంబంధం లేకుండా వం-సస చిత్రాల్లో నటిస్తోంది. ప్రస్తుతం మార్షల్‌లో కార్తీ సరసన రొమాన్స్ చేయనుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా లైనప్ విషయంలో నేను చాలా జాగ్రత్తగా ఉన్నాను. నా పాత్రకు న్యాయం చేయాలను కుంటున్నాను. కమిట్‌మెంట్ సమస్యలు ఎదుర్కొన్నాను. అందుకే ఒకేసారి నాలుగు, ఐదు సినిమాలు కాకుండా ఓకే ప్రాజెక్ట్ చేయాలని డిసైడ్ అయ్యాను. ప్రస్తుతం నేను కార్తీ సర్‌తో మార్షల్ చేస్తున్నాను. దానిపైనే నా దృష్టంతా పెడుతున్నాను. దీనికి నేను 4 నెలలు సమయాన్ని కేటాయించాలనుకు ంటున్నాను. ఈ మూవీలోని పాత్ర కోసం నేనేం చేయగలనో ఆలోచిస్తున్నాను. ఎవరూ చేయలేని విధంగా చేయాలనుకుంటున్నా. ప్రతి నటికి లిమిట్స్ ఉంటాయి. కాబట్టి నేను కూడా ఈ పాత్రను పోషించగలనా లేదా అని ఆలోచిస్తూ అసౌకర్యంగా ఫీల్ అయ్యాను. ఆ తర్వాత గ్రహించి.. నేను చేయగలను అనే నమ్మకం ఏర్పడింది. అయితే ఒకేసారి నాలుగు సినిమాలు చేస్తే.. ఏదైనా జరగొచ్చు. ఇది నాకు నేర్చుకునే సమయం అనుకుంటున్నా రవి మోహన్ 'జీనీ' మూవీ పూర్తయింది.. విడుదలకు సిద్ధంగా ఉంది" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com